# మహిళలూ ఏమైనా సాధించగలరు : హంపి



మాట్లాడుతున్న చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి

**లబ్బీపేట** : మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బృందావన్ కాలనీలోని ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు తాము తక్కువ అనే భావనలో ఉంటూ నిరుత్సాహపడకూడదని మహిళా శక్తికి ఎంతో గుర్తింపు ఉందన్నారు. నేడు సామాజిక, ఆర్థిక, రాజకీయ శాస్త్ర, సాంకేతిక రంగాల్లోను మహిళలు క్రీడా రంగంలో రాణిస్తూ దేశ ఔన్నత్యాన్ని చాటుతున్నారన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ భవానీ శ్రీనివాస్, ఎఫ్ట్రానిక్స్ సంస్థ సీనియర్ మేనేజర్లు జి.పద్మజ, డి.ప్రశాంతి పాల్గొన్నారు

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
అమరావతి
AMARAVATHI
గురువారం, 9 మార్చి 2017

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు

- చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి
- ఎఫ్ట్రానిక్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కోనేరు హంపి

**పటమట, మార్చి 8 (కెఎన్ఎన్) :** మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, మహిళలు తలచుకుంటే ఏ రంగంలో అయినా విజయం సాధించగలరని చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బృందావన్ కాలనీలోని " ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్" ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కోనేరు హంపి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధిస్తున్నారని తెలియ చేశారు. ముఖ్యంగా మహిళలు తాము తక్కువ అనే భావనలో ఉంటూ నిరుత్సాహం పడకూడదని, మహిళా శక్తికి ఎంత గుర్తింపు ఉందో తెలియచేశారు. నేడు సామాజిక, ఆర్థిక, రాజకీయ, శాస్త్ర, సాంకేతిక రంగాలలోనూ మరీ ముఖ్యంగా క్రీడా రంగంలో మహిళలు రాణిస్తు భారత ఔన్నత్యాన్ని చాటుకున్నారని తెలిపారు. మహిళలు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా నిరుత్సాహపరిచేవారు కొంతమంది ఉంటారని, అటువంటి వాటికి భయపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలన్నారు. తనను చాలామంది నిరుత్సాహం పరిచినా, నా తల్లి దండ్రులు ప్రోత్సాహంలో చెస్ క్రీడను ఎంచుకొని అగ్రస్థానానికి వెళ్లి నేడు ఈ స్థితిలో ఉన్నానని తెలియ చేసారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం ఉందని, ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ భవాని శ్రీనివాస్ ఉద్యోగ పదోన్నతులను మహిళలు వారి ఆలోచనలు అనే అంశంపై మాట్లాడారు. ఎఫ్ట్రానిక్స్ సంస్థ సీనియర్ మేనేజర్లు జి. పద్మజ, డి. ప్రశాంతి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు భయం లేకుండా తమ లక్ష్యాలను సాధించాలన్నారు. తాము ప్రస్తుతం ఈ స్థితిలో ఉండటానికి తమ అభివృద్ధికి గల మార్గదర్శకాలను, సలహాలను మిగతా ఉద్యోగినులకు తెలియచేశారు.

ఈనాడు అమరావతి

గురువారం 9 మార్చి 2017 20 పేజీలు

# ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే విజయాలు



కోనేరు హంపికి జ్ఞాపికను అందజేస్తున్న ఎఫట్రానిక్స్ జీఎంలు పద్మజ, ప్రశాంతి

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** ఎన్నికష్టాలు, అవాంతరాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లితేనే విజయాలు సొంతమవుతాయని చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ లబ్బీపేట బృందావన కాలనీలోని ఎఫట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు.

సాక్షి 24|7
అమరావతి
గురువారం
9-3-2017

# దేశ ఔన్నత్యాన్ని చాటుతున్న మహిళలు

- చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి
- ఎఫ్రాటానిక్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



**మాట్లాడుతున్న చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, పక్కన సైకాలజిస్ట్ డాక్టర్ భవాని, పద్మజ, ప్రశాంతి**

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ ఔన్నత్యాన్ని చాటుతున్నారని చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బృందావన కాలనీలోని ఎఫ్రాటానిక్స్ సంస్థలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కోనేరు హంపి మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ రంగంలో అయినా విజయం సాధించగలరని పేర్కొన్నారు. మహిళలు ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా, నిరుత్సాహపరిచే వారు కొంత మంది ఉంటారని, అలాంటి వారికి భయపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలన్నారు. అందుకు తానే నిదర్శనమన్నారు. తనను చాలా మంది నిరుత్సాహపరచినా, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చెస్ క్రీడను ఎంచుకొని అగ్రస్థానానికి వెళ్లి, నేడు ఈ స్థితిలో ఉన్నట్లు పేర్కొన్నారు. సైకాలజిస్టు డాక్టర్ భవానీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ పదోన్నతులు, మహిళలు వారి ఆలోచనా ధోరణులను వివరించారు. ఎఫ్రాటానిక్స్ సీనియర్ మేనేజర్లు జీ.పద్మజ, డి.ప్రశాంతి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు భయం లేకుండా తమ లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆ సంస్థ మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

కృష్ణాజిల్లా



ఉద్యోగినులకు బహుమతులు అందజేస్తున్న హంపి

# మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధించగలరు

## చెస్ గ్రాండ్ మాస్టర్ హంపి

విశాలాంధ్ర - విజయవాద : మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని, ఆ దిశగా ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బృందావన్ కాలనీలోని ఎఫ్ట్రానిక్స్ సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆమె మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడారంగాల్లో మహిళలు రాణిస్తూ భారతదేశ కీర్తిని చాటుతున్నారన్నారు. ఎఫ్ట్రానిక్స్ సంస్థ సీనియర్ మేనేజర్లు జి. పద్మజ, డి. ప్రశాంతి, ప్రసంగించారు. ఉద్యోగులు పాల్గొన్నారు.